సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

30 జనవరి,1957

**రతన్ రాయ్**

**వర్సెస్**

**బీహార్ రాష్ట్రం**

**[భగవతి, బి. పి. సిన్హా మరియు జె. కె. కపూర్ న్యాయమూర్తులు]**

*అభిప్రాయం కొరకు పంపుట – జ్యూరీ విచారణ – తీర్పు విధానంను ఏకీభవించని న్యాయమూర్తి – న్యాయవాది యొక్క విధి – హైకోర్టు – మొత్తం సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోకుండా, ఒకవేళ మెజారిటీ తీర్పును అంగీకరించగలిగితే –సుప్రీంకోర్ట్ –ఈ విధానంను అవలంబించాలి – నేర విచారణ స్మృతి (1898 చట్టం V), 1955, సెక్షన్ 307,చట్టం XXVI ద్వారా సవరించబడింది.*

అప్పీలుదారులపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్435 మరియు 436, కింద అభియోగాలు మోపారు,మరియు జ్యూరీ ద్వారా విచారణ జరిగింది. వారు దోషిగా మెజారిటీ తీర్పును ఇచ్చారు. అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో ఏకీభవించలేదు మరియు హైకోర్టు యొక్క అభిప్రాయం కొరకు పంపారు.

అభిప్రాయం కొరకు విచారణ జరుగుసమయంలో అప్పీలుదారుల న్యాయవాది జ్యూరీ ఎదుట అభియోగం లోపభూయిష్టంగా ఉందని మాత్రమే వాదించారు. మరియు పూర్తి సాక్ష్యాన్ని న్యాయమూర్తుల ముందు ఉంచలేదు, అభ్యంతరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తులు,అంతకన్నా మరో విషయం లేదు, మరియు

అభిప్రాయంను కోరడానికి సమర్థత లేదని సూచించడంతోపాటు అప్పీలుదారులను దోషులుగా గుర్తించారుమరియు వారిని దోషులుగా నిర్ధారించారు.

నిర్ణయించబడినది,నేర విచారణ స్మృతి సెక్షన్ 307, క్రింద హైకోర్టు అభిప్రాయం కోరినప్పుడు మొత్తం సాక్షాలను ఉంచడం న్యాయవాది యొక్క బాధ్యత, మరియు సాక్షాలను పూర్తిగా

పరిగణించాల్సిన బాధ్యత హైకోర్టుకు ఉంది, అభియోగానికి సంబందించిన పూర్తి సాక్ష్యం జ్యూరీ ముందు ఉంచబడిన తర్వాత, జ్యూరీ దాని స్వంత నిర్ధారణకు రావాలి. విచారణా న్యాయమూర్తి యొక్క అభిప్రాయంనకు మరియు జ్యూరీ యొక్క తీర్పుకు సరైన ప్రాధాన్యత ఇచ్చిన తరువాత,నేరానికి గాను నిందితులను నిర్దోషిగా ప్రకటించడం లేదా దోషిగా నిర్ధారించడం,వీటిలో జ్యూరీ అతనిని దోషిగా నిర్ధారించవచ్చు లేదా నిర్దోషిగా ప్రకటించవచ్చు. మొత్తం సాక్ష్యాలను పరిగణలోకి తీసుకోకుండా హైకోర్టు తీర్పును ఇవ్వడం తప్పు.

నేర విచారణ స్మృతి,సెక్షన్.307(3) నిబంధనల ప్రకారం, మొత్తం సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుని ఒక నిర్ణయంనకు రావలెను, హైకోర్టు అనుసరించవలసిన ఆ విధానంను సుప్రీంకోర్టు అనుసరించడం సరికాదు.

అఖ్లకాలి హయతల్లి వర్సెస్ది స్టేట్ ఆఫ్ బాంబే , (1954) S.C.R.435 మరియురామానుగ్రహ సింగ్ వర్సెస్ది ఎంపరర్ , A.I.R. 1946 P.C.151, సూచించబడింది.

క్రిమినల్ అప్పీల్ అధికార పరిధి: క్రిమినల్ అప్పీల్ నం. 104 ఆఫ్ 1955.

2వ న్యాయస్థానం లోని అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి,చాప్రా, సెషన్స్ ట్రయల్ నం. 81, 1951 నాటికి సంబంధించి, ఫిబ్రవరి 16, 1952న చేసిన రెఫరెన్స్ నుండి ఉద్భవించిన జ్యూరీ రెఫరెన్స్ నంబర్ I,1952లో, పాట్నా హైకోర్టు సెప్టెంబరు 9, 1953 నాటి తీర్పు మరియు ఉత్తర్వుల నుండి ప్రత్యేక అనుమతి ద్వారా అప్పీలు చేయబడినది.

ఎస్. పి. వర్మ, అప్పీలుదారుల సంఖ్య 2 మరియు 3కొరకు.

బి. కె.శరణ్ మరియు ఆర్. సి. ప్రసాద్, ప్రతివాది కోసం.

జనవరి 30, 1957 న న్యాయస్థానం తీర్పును వెలువరించిన వారు,

భగవతి జె.–ఈ అప్పీలు విచారణ జరుగుతున్న సమయంలో అప్పీలుదారు నం. 1 మరణించిన తర్వాత మనుగడలో ఉన్న అప్పీలుదార్లు నం. 2 మరియు 3. వారిపై నేరారోపణ అభియోగాలు మోపబడ్డాయి. సెక్షన్ 435 మరియు 436 భారత శిక్షాస్మృతి కింద నేరాలకు,సరణ్ రెండవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, చాప్రా, వారు జ్యూరీ సహాయంతో విచారించారు. ఆ సెక్షన్ల కింద వారిద్దరూ నేరాలకు పాల్పడినట్లు జ్యూరీ మెజారిటీ తీర్పునుఇచ్చినది. అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఈ తీర్పుతో ఏకీభవించలేదు, మరియు నేర విచారణ స్మృతి సెక్షన్ 307 క్రింద పాట్నాలోని హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ యొక్క అభిప్రాయం కొరకు పంపారు.

ఈ సూచనను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. జ్యూరీ విధించిన అభియోగం లోపభూయిష్టంగా ఉందని కోరబడిన వాదనలను,హైకోర్టు యొక్క గౌరవ న్యాయమూర్తులు తోసిపుచ్చారు మరియు ఈ పరిస్థితులలో, అభిప్రాయం కోరడం సమర్థించదగినది కాదన్నారు. అయితే,వారు మరో అభిప్రాయం లేకుండా మెజారిటీ తీర్పును అంగీకరించారు మరియు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 435 మరియు 436 కింద నేరాలకు గానుఅప్పీలుదారులను దోషులుగా నిర్ధారించారు, మరియు ఒక్కొక్కరికి ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధించబడింది. రాజ్యాంగంలోని అధికరణ 136 క్రింద, ప్రత్యేక అనుమతి కొరకు అప్పీలుదార్లు ఈ న్యాయస్థానంకు అప్పీలు చేసుకొన్నారు, మరియు అందుకే ఈ అప్పీలు.

ఈ అప్పీల్కు దారితీసిన వాస్తవాలను క్లుప్తంగా ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు:- రాంపూర్, టెంగ్రాహి గ్రామం యొక్క స్థలము నెం. 1100 ఆస్తి హక్కు విషయంలో పార్టీల మధ్య వివాదం ఉన్నది. ఒక కైలాష్ రాయ్ ఆ ప్లాట్కు యజమాని అని మరియు ఆ స్థలములోని ఒక భాగాన నిలబడిన పళని మరియు పంజావుల్, అంటే దాని సమీపంలోని గడ్డివాము తన ఆధీనంలో ఉన్నట్లు కూడా పేర్కొన్నాడు. నేర విచారణ స్మృతి సెక్షన్ 144,కింద విచారణ జరిగినది, ఈ ప్రాంతానికి సంబంధించి,ఆస్తి హక్కుకు దారితీసే దావాT.S.నం. 58/8, ఆఫ్ 1948/50, దీనికి సంబంధించి అప్పీలుదారులకు వ్యతిరేకంగా కైలాష్ రాయ్ దాఖలు చేశారు. డిసెంబర్ 16, 1950న ఆ ఆస్తి హక్కు దావానందు, కైలాష్ రాయ్ దావాను తోసిపుచ్చుతూ ఒక డిక్రీ ఇవ్వబడినది. ఆ డిక్రీకి వ్యతిరేకంగా కైలాష్ రాయ్ ఒక అప్పీల్ దాఖలు చేశారు మరియు ఆ సంభవించిన తేదీలో అప్పీలు విచారణ జరుగతూ ఉన్నది. మార్చి 4, 1951న, కైలాష్ రాయ్ పళనిలో కూర్చొని ఉండగా, మధ్యాహ్నం 3 నుండి 4 గంటల సమయంలో సుమారు 100 నుండి 125 మంది వ్యక్తులతో కూడిన ఒక గుంపు అప్పీలుదారులతో సహా లాఠీలు, భల్లాలు మరియు ఫార్సాల ఆయుధాలతో పళనికి వచ్చి దానిని కూల్చివేయడం ప్రారంభించినారు. కైలాష్ రాయ్ ఆక్షేపించారు మరియు మరణించిన అప్పీలుదారు నంబర్ 1, పళనికి నిప్పు పెట్టాలని ఆదేశించాడు. అప్పీలుదారు నంబర్ 2 ఆతర్వాత పళనిపై అగ్గిపుల్లతో నిప్పంటించగా, అప్పీలుదారు నంబర్ 3 పుంజౌల్కు నిప్పంటించాడు. ఈఘటనపై అదే రోజు రాత్రి 8 గంటలకు గోపాల్గంజ్ పోలీస్ స్టేషన్లో ప్రథమ సమాచార నివేదిక నమోదైనది. గోపాల్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ అధికారి ఈ కేసును పరిశోధించారు మరియు

అప్పీలుదారులపై భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 435 మరియు 436 నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు మోపారు.

కేసును పంపిన న్యాయస్థానం, అప్పీలుదారులపై ప్రాథమికంగా కేసును నమోదు చేసింది మరియు అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి, రెండవ కోర్టు, చాప్రా నందు విచారణకు పంపబడింది. వారిని జ్యూరీ ద్వారా విచారణ చేసి,జ్యూరీ అప్పీలుదారులకు వ్యతిరేకంగా దోషిగా మెజారిటీ తీర్పును ఇచ్చింది. అయితే, అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఆతీర్పుతో ఏకీభవించలేదు మరియు తన ముందు నమోదు చేసిన సాక్ష్యాధారాలను బట్టి అప్పీలుదారులు పళని మరియు పంజాల్ లను స్వాధీనం చేసుకున్నారని, అయితే,డిసెంబర్ 16,1950న ఆస్తి హక్కు దావాలో డిక్రీ ఆమోదించబడటానికి కొంత సమయానికన్నా ముందే స్వాధీనంలో ఉన్న ఆస్తిని తొలగించారని లేఖలో పేర్కొంటూ, హైకోర్టు అభిప్రాయం కొరకు పంపబడినది,మరియు మార్చి 4,1951న కైలాష్ రాయ్ నుండి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవడంను సమర్థించబడినది మరియు ఆ ప్రక్రియలో అప్పీలుదారులు, పళని మరియు పంజావుల్లకు  వారు నిప్పంటించారు. వారి స్వంత ఆస్తిని మాత్రమే వారు నాశనం చేసుకొన్నారని మరియు ప్రాసిక్యూషన్ ఆరోపించిన విధంగా అగ్ని ద్వారా అల్లర్ల నేరానికి పాల్పడలేదన్నారు. జ్యూరీ ఒక నిర్ణయానికి రావడానికి వారి మనస్సు యొక్క పనితీరును, విశ్లేషించడానికి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ప్రయత్నించారు,మరియు పళని మరియు పంజావుల్ల స్వాధీనం విషయంలో జ్యూరీ చేసిన వాస్తవ నిర్ధారణను అతను ఏకీభవించినప్పటికీ,జ్యూరీచే వర్తింపజేయబడినట్లు ఆరోపించబడిన చట్టము అంగీకరించలేదు మరియు అందువల్ల మెజారిటీ తీర్పును విబేదించారు.

హైకోర్టు అభిప్రాయం కొరకు వినిపించినప్పుడు, అప్పీలుదారుల తరపు న్యాయవాది జ్యూరీముందు అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి చేసిన అభియోగం లోపభూయిష్టంగా ఉందని మాత్రమే వాదించారు మరియు అతను హైకోర్టును ఆహ్వానించలేదు. అతను చేయవలసిన విధంగా,నేర విచారణ స్మృతి సెక్షన్ 307(3) ప్రకారం,పూర్తి సాక్ష్యంనుపరిగణలోకి తీసుకోవలసినది,మరియు అప్పీలుదారులను నిర్దోషులుగా ప్రకటించడం లేదా దోషులుగా నిర్ధారించడం, సెషన్స్ న్యాయమూర్తి మరియు జ్యూరీ యొక్క అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ జ్యూరీ తమ ముందు ఉంచిన అభియోగాలపై దోషులుగా నిర్ధారించి ఉండవచ్చు. అందువలన,అభియోగం లోపభూయిష్టంగా ఉందని, అప్పీలుదారుల తరపు న్యాయవాది కోరిన అభ్యంతరాలను మాత్రమే హైకోర్టు పరిగణించింది.

మరియు వాటిని రద్దు చేసింది, మెజారిటీ తీర్పును ఆమోదించింది, అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించింది మరియు పై విధంగా వారికి శిక్ష విధించింది.

అలా చేయడంలో హైకోర్టు స్పష్టంగా తప్పు చేసిందని మరియు నేర విచారణ స్మృతి యొక్క సెక్షన్ 307 (3) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని మేము అభిప్రాయపడుతున్నాము.

సెక్షన్ 307 (3) ఈ విధంగా అందిస్తుంది:-

"సమర్పించబడిన కేసుతో వ్యవహరించేటప్పుడు, హైకోర్టు అప్పీలు కేసులలో ఉపయోగించే ఏదైనా అధికారాలను ఉపయోగించుకోవచ్చు మరియు దానికి లోబడి, మొత్తం సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మరియు సెషన్స్ న్యాయమూర్తి మరియు జ్యూరీ అభిప్రాయాలకు తగిన విలువ ఇచ్చిన తర్వాత,ఏదైనా నేరంకు పాల్పడిన నిందితులను నిర్దోషిగా ప్రకటించడంలేదా శిక్షించడం చేయవచ్చు. జ్యూరీ ముందు ఉంచిన అభియోగంపై అతనిని దోషిగా నిర్ధారించినట్లయితే, మరియు అతను దోషి అయితే సెషన్స్ న్యాయస్థానం ద్వారా ఆమోదించబడిన శిక్షను జారీ చేయవచ్చు."

మేము ఈ నిబంధనను *అఖ్కాలి హయతల్లి* వర్సెస్*ది స్టేట్ ఆఫ్ బాంబే*(1) నందు పరిగణించవలసి వచ్చింది, ఇక్కడ మేము ప్రివీ కౌన్సిల్ యొక్క గౌరవ న్యాయమూర్తులు *రామానుగ్రహ సింగ్* వర్సెస్ *ది ఎంపరర్* (2),నుపరిశీలనచేసి ఈక్రింది వాటిని ఆమోదించాము.

"హైకోర్టు యొక్క అభిప్రాయమును కోరుటకు సంబందించిన అధికారాలు ఉప-విభాగం (3)లో ఉన్నాయి. అప్పీలు న్యాయస్థానంకు ఉన్న ఏదైనా అధికారాలను వినియోగించుకోవచ్చు, మరియు సెక్షన్ 428 ప్రకారం తాజా సాక్ష్యాలను అడిగే అధికారం హైకోర్టుకు ఉన్నది. న్యాయస్థానం తప్పనిసరిగా మొత్తం కేసును పరిగణనలోకి తీసుకోవాలి మరియు సెషన్స్ న్యాయమూర్తి మరియు జ్యూరీ యొక్క అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలి, ఆపై నిందితుడిని దోషిగా కాని నిర్దోషిగా కాని ప్రకటించాలి. గౌరవనీయ న్యాయమూర్తుల అభిప్రాయం ప్రకారం,హైకోర్టు ప్రధానమైన పరిశీలన, అంతిమంగా న్యాయం అందించేటందుకు జ్యూరీ తీర్పును తప్పనిసరిగా పక్కన పెట్టాలి. సాధారణంగా,సరైన సాక్షాదారాలు, దోషి లేదా నిర్దోషి అని తీర్పు ఇవ్వడానికి మద్దతు ఇవ్వగలదు. విచారణ న్యాయస్థానం తీసుకున్న అభిప్రాయం, సాక్ష్యాలపై జ్యురి యొక్క అభిప్రాయంను మరొక విధంగా తీసుకొని ఉండాల్సిందని న్యాయమూర్తులు అభిప్రాయ పడ్డారు,అయితే వాస్తవంగా వారు న్యాయమూర్తులు కాబట్టి జ్యూరీ అభిప్రాయం తప్పక ప్రబలంగా ఉంటుంది. అటువంటి సందర్భంలో అభిప్రాయం కొరకు పంపడము సమర్థించబడదు మరియు వారి అభిప్రాయాన్ని అంగీకరించడం ద్వారా మాత్రమే హైకోర్టు, జ్యూరీ అభిప్రాయానికి తగిన ప్రాధాన్యత ఇవ్వగలదు. ఇది, అయితే,

(1) [1954] S.C.R.435. 442. (2) A.I.R. 1946 PC 151, 154.

సాక్ష్యాధారాల ఆధారంగా జ్యూరీ చేసిన నిర్ణయానికి సహేతుకమైన వ్యక్తులు ఎవరూ చేరుకోలేరని హైకోర్టు భావించింది, అప్పుడు అభిప్రాయం కొరకు పంపడాన్ని సమర్థించినది మరియు సరైన న్యాయం కొరకు తీర్పును విస్మరించాల్సిన అవసరం ఉన్నది."

నేర విచారణ స్మృతి, సెక్షన్ 307, ప్రకారం మా అభిప్రాయం కొరకు సంప్రదించడం సరైన పద్ధతి అని ఉచ్చరించాము. అభిప్రాయం కొరకు విన్నప్పుడు, మొత్తం సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని, అప్పీలుదారులకు వ్యతిరేకంగా దోషిగా ఇచ్చిన తీర్పును సరిగ్గా సమర్ధించే విధంగా సాక్ష్యం ఉందా లేదా అని, స్వంత నిర్ధారణకు రావడానికిహైకోర్టుకు అధికారం ఉన్నది. జ్యూరీ సాక్ష్యాధారాలు ఉన్నాయని ఆ అభిప్రాయాన్ని తీసుకునే అవకాశం ఉన్నదని హైకోర్టు ఒక నిర్ధారణకు వస్తే, న్యాయమూర్తి మరొక అభిప్రాయాన్ని తీసుకోవాలని భావించినప్పటికీ, మా అభిప్రాయం కొరకు పంపడాన్ని సమర్థించలేము మరియు జ్యూరీ యొక్క అభిప్రాయాన్ని హైకోర్టు అంగీకరించాలి, ముందున్న సాక్ష్యంపై జ్యూరీ నిర్ణయాన్ని సహేతుకమైన వ్యక్తులు ఎవరూ అంగీకరించలేరని, హైకోర్టు యొక్క అభిప్రాయం కోరడం సమర్థించబడినది మరియు అంతిమంగా న్యాయం అందించేటందుకు జ్యూరీ తీర్పును తప్పనిసరిగా విస్మరించాల్సిన అవసరం ఉంది. అయితే, అప్పీలుదారుల తరఫు న్యాయవాది ప్రస్తావించిన, జ్యూరి ముందు ఉన్న అభియోగాలలోని లోపానికి సంబంధించిన వాదనలను మాత్రమే హైకోర్టు పరిగణించింది, మరియు హైకోర్టు ముందు రికార్డులో ఉన్న పూర్తి సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోలేదు. అలా చేయకపోవడం వలన, నేర విచారణ స్మృతి సెక్షన్ 307(3) యొక్క, నిబంధనలను ఉల్లంఘించిందని మేము స్పష్టంగా అభిప్రాయపడుతున్నాము.

మెజారిటీ తీర్పును ఆమోదించి, అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించి, పూర్తి సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకోకుండా పైవిధంగా వారికి శిక్షను విధిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు స్పష్టంగా తప్పు అని, అప్పీలుదారుల నేరారోపణ మరియు వారికి విధించిన శిక్షలను పక్కన పెట్టాలని మేము అభిప్రాయపడుతున్నాము.

పూర్తి సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకుని, వాటికి సంబంధించి, నేర విచారణ స్మృతి సెక్షన్ 307 నిబంధనల ప్రకారం, హైకోర్టు ఒక నిర్ణయానికి రావాలని మా ముందు హాజరైన పక్షాల కోసం గౌరవ న్యాయవాది ద్వారా మమ్మల్ని ఆహ్వానించారు.

అవలంబించడానికి ఇది సరైన విధానం అని మేము భావించడం లేదు మరియు అందువలన, మేము అప్పీలును అనుమతిస్తున్నాము మరియు నేర విచారణ స్మృతి సెక్షన్ 307(3) యొక్క నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించడానికి, మరియు చట్టానికి అనుగుణంగా

వ్యవహరించడానికి ఈ విషయాన్ని మళ్ళీ హైకోర్టుకుపంపుతున్నాము. అప్పీలుదారులు మునుపటి బెయిల్పైనే కొనసాగుతారు.

అప్పీలు అనుమతించబడింది.